క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందిస్తున్న అంజయ్య

చిగురుమామిడి: మండలంలోని చిన్నముల్కనూర్‌కు చెందిన బావండ్ల నవీన్ సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ నవీన్ కుటుంబ సభ్యులకు దహనసంస్కారాలకు ఖర్చుల నిమిత్తం మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్యతో రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అండగా ఉంటానన్నారు. ఆయన వెంట సర్పంచ్ ముప్పిడి వెంకటనర్సింహారెడ్డి, ఎంపీటీసీ పెసరి జమున, జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు సాంబారి కొమురయ్య, మహిళా అధ్యక్షురాలు అందె సుజాత, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, గ్రామ అధ్యక్షుడు బుర్ర తిరుపతి, ఉపాధ్యక్షుడు బరిగెల సదానందం, బీఆర్ఎస్ నాయకులు రాజు, వీరయ్యబాబు, రాజు, దిలీప్‌కుమార్, పోచయ్య, కొమురయ్య తదితరులు ఉన్నారు.

మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ


భూమి పూజ చేస్తున్న ప్రభుత్వ విప్

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని ధర్మరాజుపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ప్రభుత్వవిప్ పాడి కౌశిక్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్,ఎంపీపీ రాణి, జెడ్పీటీసీ బక్కరెడ్డి, సర్పంచ్ లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ, మహిళా సంఘం నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

రూ. 50వేలు ఆర్థికసాయం


ఆర్థికసాయం అందిస్తున్న ఎస్సై అంజయ్య

రామడుగు: మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన సుంకె సత్తయ్య గుండెపోటుతో మృతిచెందగా కుటుంబానికి ఎంపీటీసీ గుర్రం దేవిక దాతల సహకారంతో సేకరించిన విరాళంను మంగళవారం అతడి కూతురు ప్రణీత పేరున రూ.50వేలు ఫిక్స్‌డ్‌బాండ్ పత్రాన్ని, రూ.5,500ల నగదును రామడుగు ఎస్సై అంజయ్య చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో నాయకులు కట్ట బ్రహ్మచారి, ఎల్లాల శ్రీనన్న సేవాసమితి ప్రధానకార్యదర్శి చిలుముల రమేశ్, మేడి శంకర్ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీపై అవగాహన

రామడుగు: రెండోవిడత గొర్రెల పంపిణీపై రంగసాయిపల్లి రైతువేదికలో గొర్రెల పెంపకందారులకు పశువైద్యాధికారి అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. గొర్రెల యూనిట్ కావాల్సిన లబ్ధిదారు రూ. 43,750లు చెల్లించి అన్ని ధృవీకరణ పత్రాలను పశువైద్యశాలలో అందించాలని సూచించారు. ప్రత్యేక బృందం సభ్యులతో గొర్రెలను కొనుగోలు చేసి అందిస్తామన్నారు. సమావేశంలో సర్పంచ్ పద్మ, సంఘం నాయకులు చిన్న బీరయ్య, కోరె గట్టయ్య, గుండి లైవ్‌స్టాక్ అధికారి గిరీధర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు






తిమ్మాపూర్: తిమ్మాపూర్ స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై ప్రమోద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చిగురుమామిడి మండలం ముది మాణిక్యంకు చెందిన అటికే కొమురయ్య తిమ్మాపూర్‌లోని రైస్ మిల్లులో ట్రాక్టర్‌తో వడ్లు దింపి తిరిగి ఇంటికి వెళ్తుండగా తిమ్మాపూర్ స్టేజ్ వద్ద యూటర్న్ చేస్తుండగా హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వస్తున్న లారీ ట్రాక్టర్ ట్రాలీని ఢీ కొట్టింది. అదే సమయంలో ట్రాక్టర్ ఇంజిన్‌ను కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న బస్సు ఒకే సమయంలో ఢీకొట్టడంతో ట్రాక్టర్ డ్రైవర్ కొమురయ్యకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు అంబులెన్స్‌లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ట్రాక్టర్ ట్రాలీ, ఇంజిన్ వేర్వేరుగా విడిపోయాయి. ఎస్సై ప్రమోద్ రెడ్డి ఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదపు అంచున కల్వర్టులు

- గతంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ప్రధాన కల్వర్టులు
- అధికారులు ప్రతిపాదనలు పంపినా కలుగని మోక్షం
- హుజూరాబాద్ డివిజన్‌లో దెబ్బతిన్న 12 కల్వర్టులు
- మరమ్మతులు చేయించాలంటున్న ప్రయాణికులు


బేతిగల్‌లోని చెరువు వద్ద గుంతలు పడిన రోడ్డుపై ఏర్పాటుచేసిన తాటికొమ్మ


కల్వర్టుపై పడిన భారీగుంత

వీణవంక: ప్రధాన కల్వర్టులు ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు కూలిపోతామో తెలియని పరిస్థితి తలెత్తింది. ఫలితంగా అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. గతంలో కురిసిన వర్షాలకు కొన్ని కల్వర్టులు దెబ్బతినగా, కాలం చెల్లిన కల్వర్టులు మరికొన్ని ఉన్నాయి. హుజూరాబాద్ డివిజన్‌లోని వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, హుజూరాబాద్ మండలాల్లో 12 కల్వర్టులు ప్రమాదకరంగా ఉన్నట్లు అధికారులు గుర్తించి ఏడాది క్రితం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. కానీ ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం కాగా ఇప్పటి వరకు కాలంచెల్లిన కల్వర్టులే దర్శనమిస్తున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు దెబ్బతిన్న కల్వర్టులు, రోడ్లను పరిశీలించినప్పటికీ ఇంత వరకు మరమ్మతులకు సైతం నోచుకోలేదు. కల్వర్టులతో పాటు రోడ్లు దెబ్బతిన్నప్పటికీ కనీసం తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టలేదు.

తాటి కొమ్మలే హెచ్చరిక బోర్డుగా...

బేతిగల్ గ్రామం నుంచి జమ్మికుంటకు వెళ్లేదారిలో ఊరచెరువు వద్దనున్న కల్వర్టు వర్షాలకు దెబ్బతింది. నాలుగు రోజుల క్రితం ఓ లారీ వడ్ల లోడ్‌తో వెళ్తుతుండగా కల్వర్టుపై భారీ గుంతపడింది. దీంతో తృటిలో ప్రమాదం తప్పింది. ప్రమాద హెచ్చరిక బోర్డును అధికారులు ఏర్పాటుచేయకపోవడంతో గ్రామస్తులే తాటి కొమ్మను హెచ్చరిక బోర్డుగా ఏర్పాటుచేశారు. గతంలో ఆర్‌అండ్‌బీ అధికారి బాపురెడ్డి కలుగజేసుకుని రెండు సార్లు తాత్కాలిక మరమ్మతులు చేసినా ఫలితం లేకుండా పోయింది.

- వీణవంక – కరీంనగర్‌కు వెళ్లే ఫోర్‌లేన్ ప్రధాన దారిలో శ్రీరాములపేట-కోర్కల్ గ్రామాల మధ్య అండర్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉండగా ఇంకా నిర్మాణం చేపట్టలేదు. దీంతో ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి.
- ఘన్ముక్కుల-మల్లన్నపల్లి గ్రామాల మధ్యనున్న కల్వర్టు పూర్తిగా శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. కొద్దిపాటి వర్షాలకే ఈ కల్వర్టు వద్ద రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఎంపీటీసీ నాగిడి సంజీవరెడ్డి పలు మార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. హుజూరాబాద్ డివిజన్‌లోనూ పలు గ్రామాల్లో ప్రధాన కల్వర్టులు దెబ్బతిన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్లు అధ్వానమే...

బేతిగల్-కనపర్తి గ్రామాల మధ్య రోడ్డుకు ఇరువైపులా గండ్లు పడ్డాయి. ఈ దారి ప్రమాదకరంగా మారింది. వల్భాపూర్-కేశవపూర్ మీదుగా జమ్మికుంటకు వెళ్లే దారి కూడా దెబ్బతింది. జమ్మికుంటకు చెందిన ఓ ప్రయాణికుడు వీణవంకకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు వల్భాపూర్ చెరువు కట్టవద్ద అదుపుతప్పి గుంతలో పడి గాయాలపాలయ్యాడు. అంతేకాకుండా పలు గ్రామాల్లో రోడ్లు దెబ్బతిన్నాయి, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఫోర్‌లేన్‌తో మోక్షం కలిగేనా?

జమ్మికుంట-వీణవంకకు వెళ్లే ప్రధాన రహదారి నర్సింగాపూర్ శ్మశాన వాటిక వద్దనున్న ప్రధాన కల్వర్టు కాలం చెల్లింది. ఏళ్ల క్రితం నిర్మించిన ఈ కల్వర్టు ఇటీవల కురిసిన వర్షాలకు ప్రమాదకరంగా మారింది. ఈ ప్రధాన రహదారి మీదుగా కరీంనగర్‌కు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ఆబాది జమ్మికుంట నుంచి నర్సింగాపూర్ వరకు ఫోర్‌లేన్ పనులు జరుగుతున్నాయి. నర్సింగాపూర్ నుంచి వీణవంక వరకు ఫోర్‌లేన్ పనులు జరగాల్సి ఉండగా ఇంకా పనులు ప్రారంభం కాలేదు. దీంతో కల్వర్టు నిర్మాణం అటకెక్కింది. ఫలితంగా ప్రమాదపుటంచునా ప్రయాణించాల్సి వస్తోందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఆర్‌అండ్‌బీ అధికారి బాపురెడ్డిని వివరణ కోరగా హుజూరాబాద్ డివిజన్‌లో 12 కల్వర్టులకు ప్రతిపాదనలు పంపించామని పైస్థాయి అధికారుల నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదన్నారు.

ఎప్పుడు కూలుతదో తెలియదు



బేతిగల్ ఊరచెరువు మత్తడి వద్దనున్న కల్వర్టు ఎప్పుడు కూలుతుందో తెలియదు. నాలుగు రోజుల క్రితం లారీ వడ్ల లోడ్‌తో వెళ్లగా రెండు భారీ గుంతలు పడ్డాయి. ఆ రోడ్డు గుండా ప్రయాణించాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని వెళ్లాల్సిందే. హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేయకపోవడంతో రోడ్డుమధ్యలో మా ఊరోళ్లు తాటికొమ్మ పెట్టారు. గతంలో రెండుసార్లు అర్‌అండ్‌బీ అధికారి వచ్చి తాత్కాలిక మరమ్మతులు చేపించాడు. కానీ మళ్లీ ఇప్పుడు కూలింది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కొత్త కల్వర్టు నిర్మించాలి.

– మడ్డి శ్రీకాంత్, బేతిగల్

సొసైటీ అభివృద్ధికి కృషిచేద్దాం

- పీఏసీఎస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి

వీణవంక: ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం అభివృద్ధికి సభ్యులు తోడ్పాటునందించాలని పీఏసీఎస్ చైర్మన్ మవురం విజయభాస్కర్‌రెడ్డి అన్నారు మండలకేంద్రంలోని కార్యాలయం ఆవరణలో సర్వసభ్య సమావేశం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజెండాలోని అంశాలను సీఈవో ప్రకాశ్‌రెడ్డి సభ్యులకు చదివి వినిపించారు. సొసైటీ కార్యాలయం భవన నిర్మాణానికి ఆరు గుంటల భూమిని కొనుగోలు చేసినట్లు చైర్మన్ తెలిపారు. రానున్న రోజుల్లో సొసైటీ ఆధ్వర్యంలో మరిన్నీ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. నరసింహులపల్లిలో ధాన్యం కొనుగోలు చేయడంతో పీఏసీఎస్ సిబ్బంది ఇబ్బందులకు గురి చేశారని డైరెక్టర్ తిరుమల్ ఆరోపించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ మేరీ డైరెక్టర్లు చెక్కబండి శ్రీనివాస్‌రెడ్డి, కట్కూరి మధుసూదన్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి,కామిడి శ్రావ్య, కొలిపాక తిరుమల్, మడుగూరి సమ్మిరెడ్డి రాములు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాడ సాధవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

విరాళం అందజేత


విరాళం అందిస్తున్న లచ్చన్న

గంగాధర: మండలంలోని గోపాల్‌రావుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి మంగళవారం గ్రామానికి చెందిన తూడి లచ్చన్న రూ.30,015లు విరాళం అందించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ దేవతకు తిరుగు వారోత్సవం

రామడుగు: మండలంలోని వెదిర గ్రామంలో గౌడకులస్తులు ఎల్లమ్మతల్లికి తిరుగువారోత్స వం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేకంగా బోనంతో నైవేద్యం సమర్పించి పూజలు చేశారు.

జాతీయ డెంగీ నివారణ దినోత్సవ ర్యాలీ


వావిలాలలో డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ తీస్తున్న వైద్యసిబ్బంది


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


కేశవపట్నంలో ర్యాలీ తీస్తున్న వైద్యసిబ్బంది

జమ్మికుంట/మానకొండూర్‌రూరల్/చిగురుమామిడి/ఇల్లందకుంట/శంకరపట్నం: మానకొండూరు మండలంలోని లక్ష్మీపూర్‌లో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, జమ్మికుంట మండలంలోని వావిలాల పీహెచ్‌సీ వైద్యాధికారి సనా జవేరియా ఆధ్వర్యంలో, చిగురుమామిడి పీహెచ్‌సీ వైద్యాధికారి ధర్మానాయక్ ఆధ్వర్యంలో,ఇల్లందకుంట మండలకేంద్రం నుంచి పీహెచ్‌సీ వైద్యాధికారి తులసీదాస్ ఆధ్వర్యంలో, శంకరపట్నం మండలంలోని కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యసిబ్బంది వైద్యాధికారి వేణుగోపాల్,అశోక్ ఆధ్వర్యంలో జాతీయ డెంగీ నివారణ దినోత్సవ ర్యాలీ సందర్భంగా అవగాహన ర్యాలీతీశారు. డెంగీ వ్యాధి ప్రబలకుండా ప్రజలు బాధ్యత వహించాలని, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలేకుండా చూసుకోవాలని, డ్రెయినేజీలు శుభ్రంచేసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమలు ఇంట్లోకి రాకుండా దోమతెరలు వాడాలని, వ్యాధిసోకినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రఫీ,హెచ్ఈఓ జీవన్‌రెడ్డి, సిబ్బంది మణెమ్మ, ఇజాజ్, జుబేర్, శ్రీలత, మమత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్‌రెడ్డి, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, స్వరూప, డాక్టర్ అప్సనా, సూపర్‌వైజర్ హాజీబాబా, ఫార్మసిస్టు రామేశం, స్టాఫ్‌నర్స్ భారతీ, గాయత్రీ, ధనలక్ష్మి, స్వాతి, మాలతి, స్వరూపరాణి డాక్టర్ అఖిల్, మోహన్‌రెడ్డి, శ్యామల, రమేష్, రవీంద్రనాథ్, అనిత, ప్రభావతి, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ కమిటీల నియామకం



హుజూరాబాద్‌రూరల్: మండలంలోని మందాడిపల్లి, కాట్రపల్లి, వెంకట్రావ్ పల్లె గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ గ్రామకమిటీలను ఎన్నుకున్నారు. మందాడిపల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా మిడిదొడ్డి స్వామి, ఉపాధ్యక్షులుగా మామిడాల రాజిరెడ్డి, కార్యదర్శిగా బడిమే మహేశ్, సంయుక్త కార్యదర్శిగా కోరే తిరుపతి, కోశాధికారిగా కసిరెడ్డి సమ్మిరెడ్డి ఎన్నికయ్యారు. కాట్రపల్లి గ్రామకమిటీ అధ్యక్షుడిగా తాదూరి కుమారస్వామి, బీసీసెల్ అధ్యక్షుడిగా పెరుమాండ్ల శ్రీనివాస్, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా మైస సుధాకర్, రైతుకమిటీ అధ్యక్షుడిగా రావుల సత్యరాజ్, మహిళా కమిటీ అధ్యక్షురాలిగా తాదూరి రమాదేవి, యూత్ అధ్యక్షుడిగా బెజ్జంకి రామకృష్ణ, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా నిమ్మల వెంకటేశ్, సోషల్ మీడియా అధ్యక్షుడిగా తాళ్లపల్లి రాకేశ్ ఎన్నికయ్యారు. వెంకట్రావ్‌పల్లె గ్రామాధ్యక్షుడిగా కన్నెబోయిన సంపత్, రైతుకమిటీ అధ్యక్షుడిగా బత్తిని ఓదెలు, బీసీ సెల్ అధ్యక్షుడిగా పొలవేన సదానందం, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చొప్పదండి సునీల్, మహిళా కమిటీ అధ్యక్షురాలిగా ముద్దమల్ల సునీత, యూత్ అధ్యక్షుడిగా మంద కళాధర్, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా కన్నెబోయిన రాజు, సోషల్ మీడియా అధ్యక్షుడిగా కన్నెబోయిన నాగరాజు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పడిదం బక్కారెడ్డి, మండల అధ్యక్షుడు ఐలయ్య, సర్పంచులు కన్నబోయిన తిరుమల తిరుపతి, కాసగోని నిరోషా కిరణ్, ఆరెపల్లి ఎల్లయ్య, ఎంపీటీసీ రావుల అనిత, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీల పరిశీలన


కబడ్డీ ఆడుతున్న స్వశక్తి సంఘం మహిళలు

చొప్పదండి: మండలకేంద్రంలోని క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న సీఎంకప్ క్రీడాపోటీలను మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్, మేనేజర్ ప్రశాంత్‌కుమార్ ఎంపీవో రాజగోపాల్ మంగళవారం పరిశీలించారు. పట్టణానికి చెందిన స్వశక్తి మహిళల కబడ్డీ పోటీలు ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కబడ్డీ, ఖోఖో పోటీలను పూర్తిచేశారు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వంతెన రేయిలింగ్‌ను ఢీకొన్న వాహనదారుడు

మానకొండూర్: శంకరపట్నం మండలానికి చెందిన గౌస్ కరీంనగర్ వైపు బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యలోని ఈదుల గట్టెపల్లి బ్రిడ్జి వద్ద వంతెన రేయిలింగ్‌ను ఢీకొన్నాడు. ఈ ఘటనలో అతడికి తీవ్ర గాయాలుకాగా స్పృహకోల్పోయాడు. గమనించిన స్థానికులు అతడిని 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

వేసవిలో పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి


క్రీడా సామగ్రి అందిస్తున్న సీఐ సురేశ్, ఎస్సై శేఖర్‌రెడ్డి

వీణవంక: చెరువులు, కుంటలు, వాగుల వద్దకు పిల్లలను ఒంటిరిగా పంపించొద్దని నిపుణుల సమక్షంలో ఈత నేర్పించాలని జమ్మికుంట రూరల్ సీఐ సురేశ్ అన్నారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని సూచించారు. మండలంలోని ఎల్బాక గ్రామంలో పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు క్రీడా సామగ్రిని ఎస్సై శేఖర్‌రెడ్డితో కలిసి అందించి మాట్లాడారు. క్రీడలు శారీరక, మానసిక ధృడత్వానికి తోడ్పడతాయని, జాతీయస్థాయిలో రాణించేలా క్రీడాకారులు సాధనచేయాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని, ఫోన్లు వాడే పిల్లలపై తల్లిదండ్రులు దృష్టిసాధించాలన్నారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే డయల్ 100కి సమాచారం అందించాలని కోరారు. మహిళలు, యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మార్కులు తక్కువ వచ్చాయని అధైర్యపడొద్దని, మళ్లీ ప్రయత్నిస్తే విజయం సాధిస్తారన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలనలో ప్రగతి పథంలో పల్లెలు

- మూడు గ్రామాల్లో రూ.68.7 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం
- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్


శ్మశానవాటికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చిగురుమామిడి: సీఎం కేసీఆర్ పాలనలో పల్లెలు ప్రగతి బాటలో పయనిస్తున్నాయని, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. మంగళవారం చిగురుమామిడి మండలంలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. లంబాడిపల్లి-ముదిమానిక్యం గ్రామాల మధ్య రూ.33.50 లక్షల విలువైన రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చిగురుమామిడిలో రూ.12.60 లక్షలు , రేకొండలో రూ.12.60 లక్షలతో నిర్మించిన శ్మశానవాటికలను ప్రారంభించారు. రేకొండలో రూ.10 లక్షలతో నిర్మించిన మత్స్యపారిశ్రామిక శాఖ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముదిరాజ్‌లు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండోచైర్మన్ జంగవెంకట్రమణారెడ్డి, పీఆర్ డీఈఈ రవిప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, ఇన్‌చార్జి కర్ర రవీందర్, ఎంపీడీవో ఎం నర్సయ్య, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు జక్కులరవీందర్, బెజ్జంకిలక్ష్మణ్, పిట్టల రజిత, ఎంపీటీసీలు కొత్తూరి సంధ్య, ఏలేటి రవీందర్‌రెడ్డి, మిట్టపెల్లి మల్లేశం, రేకొండ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చిరంజీవి, నాయకులు సాంబారి కొమురయ్య, రామోజు కృష్ణమాచారి,పెద్దపల్లి అరుణ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా కుమారస్వామి


పార్టీ కండువా కప్పుతున్న సర్పంచ్ పర్శురాములు

జమ్మికుంట: మండలంలోని మడిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ, అనుబంధ కమిటీలను సర్పంచ్ మూగల పర్శురాములు ఆధ్వర్యంలో నియమకాలు చేపట్టారు. అధ్యక్షుడిగా బండి కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గంగారపు ప్రదీప్, రైతుకమిటీ అధ్యక్షుడిగా కస్తూరి రాములు, బీసీసెల్ అధ్యక్షుడిగా మాచర్ల సదానందం, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా అంబాల పైడయ్య, మహిళా కమిటీ అధ్యక్షురాలిగా మహమ్మద్ హసీనా, యూత్ అధ్యక్షుడిగా కస్తూరి శ్రీనాథ్,విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా పంజాల ప్రవీణ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ.సందాన్, సోషల్ మీడియా సెల్ అధ్యక్షుడిగా మహమ్మద్ రహమాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్యనారాయణ, వార్డుసభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ 16వ వార్డు నూతన కమిటీల ఎన్నిక


నియామక పత్రాలు అందిస్తున్న బండ శ్రీనివాస్

హుజూరాబాద్: పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వార్డుకౌన్సిలర్ మారపల్లి సుశీల అధ్యక్షతన వార్డు కమిటీ ఎన్నిక జరిగింది. బీఆర్ఎస్ పురపాలక సంఘం 16వ వార్డు నూతన కమిటీలను కౌన్సిలర్ సుశీల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వార్డు అధ్యక్షుడిగా పిల్లి సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా శనిగరం పరమేశ్, ప్రధానకార్యదర్శిగా ఎండీ.ఉస్మాన్, సంయుక్త కార్యదర్శిగా చెట్టి అంజయ్య, కోశాధికారిగా కొలుగూరి సమ్మయ్య, కార్యవర్గ సభ్యులను, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ముష్కె స్వరూప, బీసీసెల్ అధ్యక్షుడిగా చెగ్గోజు జగదీశ్వర్, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా చెట్టి అంజయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ ఖలీం, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా బండ నవీన్, రైతు విభాగం అధ్యక్షుడిగా శనిగరం శ్రీనివాస్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడిగా సిరికొండ కుమార్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా ముష్కె వంశీ నియమితులయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు అందించారు.

బీసీల కోసం బీఎస్పీ నిరంతర పోరాటం


పార్టీ కండువా కప్పుతున్న మంద రవీందర్

గంగాధర: బీఎస్పీ పార్టీ బీసీలకోసం పోరాడుతోందని చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మంద రవీందర్ తెలిపారు. గంగాధర మండలంలోని గర్శ కుర్తి గ్రామానికి చెందిన బీసీ యువకులు మండలాధ్యక్షుడు పొత్తూరి సురేశ్ ఆధ్వర్యంలో బీఎస్పీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి తిరుపతి, నాయకులు గజ్జెల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.